క్లుప్తంగా

వధువుకు కానుక



వివాహకానుక అందిస్తున్న గోదాదేవిసత్యం దంపతులు

ఆమనగల్లు: మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో రాములమ్మ, వెంకటయ్య దంపతుల కుమార్తె స్వప్నకు సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి, సత్యం దంపతులు వివాహ కానుకగా రూ.10,116 అందించారు. శెట్టిపల్లి సర్పంచ్‌గా ఎన్నికైె నప్పటి నుంచి గ్రామంలో వివాహం చేసుకునే అమ్మాయిలకు రూ.10,116 చొప్పున ఆమె వివాహకానుక అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటయ్య, నాయకులు వెంకటయ్య, పర్వతాలు, యాదయ్య, నర్సింహ, మహేశ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని వెంకటాపూర్‌కు చెందిన రాములమ్మ (54) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.2వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, కృష్ణయ్య, నవీన్, శేఖర్, చంద్రయ్య, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

కళలను ఆదరించాలి

ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి



కళాకారులకు నగదు అందజేస్తున్న రాఘవేందర్‌రెడ్డి

తలకొండపల్లి: కనుమరుగవుతున్న కళలను ఆదరించాలని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. అంతరించి పోతున్న కళలు కాపాడుకునేందుకు ఫౌండేషన్ నుంచి కళాకారులకు ఆర్థికసహకారం అందజేస్తామన్నారు. మండల పరిధిలోని వెంకటాపూర్‌లో శనివారం రాత్రి చిరుతల రామాయణం వీధి నాటకాన్ని కళాకారులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణా ప్రాంతాల్లో స్టేజి నాటకాలను నిర్వహించడం అభినందనీమన్నారు. ఈ కళాకారులకు ఫౌండేషన్ నుంచి రూ.20వేల నగదు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్‌యాదవ్, మల్లేశ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంపై ప్రజాభిప్రాయ సేకరణ

- ఉప్పరిగూడలో రసాభాసగా సమావేశం
- సర్పంచ్‌ను నిలదీసిన గ్రామస్తులు

ఇబ్రహీంపట్నం రూరల్: రోడ్డు నిర్మాణం కోసం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ రసాభాసగా మారింది. మండల పరిధిలోని ఉప్పరిగూడలో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణంపై సర్పంచ్ బూడిద రాంరెడ్డి అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ప్రస్తుతం రోడ్డు వేసి తర్వాత బ్రిడ్జి నిర్మాణం చేపడతామని సర్పంచ్ ప్రజలకు వివరించారు. సాగర్ రహదారి నుంచి ఉప్పరిగూడ వరకు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రతిపాదనలు పంపించారని త్వరలోనే నిధులు మంజూరు అవుతయన్నారు. ఇదే వ్యవహారంపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు భిన్నస్వరం వినిపించారు. గ్రామాభివృద్ధిలో ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

2న రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు

మీర్‌పేట: రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. జూన్ 2న నిర్వహించే ఈ పోటీలకు సంబంధించి పోస్టర్లను ఆదివారం పార్టీ కార్యాలయంలో ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ఇన్‌చార్జి నయీంసద్దాం అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. క్విజ్ పోటీల్లో పాల్గొనేందుకు 16 ఏళ్ల నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు 766 189 9899 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇస్తే మొబైల్‌కు రిజిస్ట్రేషన్ లింక్ వస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమ అంశాలపై 60 ప్రశ్నలకు 60నిమిషాల నిడివి ఉంటుందన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా ల్యాప్ టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్‌లను అందజేస్తామన్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో 40 మందికి ప్రోత్సాహక బహుమతి కింద స్మార్ట్‌వాచ్‌లు, ఇయర్‌ప్యాడ్‌లు, హార్డ్‌డ్రైవ్‌లు, పవర్‌బ్యాంక్‌లను ఇస్తామన్నారు. ప్రతీ అసెంబ్లీ పరిధిలో ఒక మహిళకు ఎలక్ట్రిక్ స్కూటీని బహుమతిగా అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పెండెం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్, కార్యదర్శి అమీర్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా 'స్పెషల్ డ్రైవ్'

- గ్రామాల్లో జోరుగా పారిశుద్ధ్య కార్యక్రమాలు
- రేపటితో డ్రైవ్ పూర్తి



పారిశుద్ధ్య పనుల్లో పంచాయతీ సిబ్బంది

కడ్తాల్: పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పారిశుద్ధ్య పనులపై వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పారిశుద్ధ్య పనులపై దృష్టిసారించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు గ్రామాల్లో ఈ నెల 17 న ప్రారంభమైన ప్రత్యేక డ్రైవ్ మంగళవారంతో ముగియనుంది. వర్షకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం, మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పనులు చురుగ్గా చేపట్టారు. దీంతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి. ప్రజలు అధికారుల, సర్పంచ్‌ల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలతో పాటు, గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారిస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, సర్పంచ్‌లు గ్రామాల్లోని కాలనీలలో, వార్డుల్లో పర్యటిస్తూ పరిశుభ్రత చర్యలు చేపడుతున్నారు.

డ్రైనేజీల నుంచి శ్మశానవాటికల వరకు..

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా, గ్రామాల్లోని డ్రైనేజీలు మొదలుకుని శ్మశాన వాటికల వరకు అన్ని సమస్యలు పరిష్కరించుకునేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది ముందుకు కదులుతున్నారు. గ్రామాల్లోని కాలనీల్లో చెత్త తొలగించడం, కాలనీలలోని రోడ్ల పైన ఎక్కడైన గోతులు పడితే పూడ్చడం, డ్రైనేజీలు, మురుగు కాల్వలలో పేరుకున్న చెత్త, వ్యర్థాలు తీసేయడం, వర్షకాలంలో కాలనీల్లో నీరు నిల్వకుండా దారులను బాగు చేయడం, ఇంకుడు గుంతల ఏర్పాటు, కూలిపోయి శిధిలావస్థలో ఉన్న ఇళ్లను తొలగించే చర్యలు చేపడుతున్నారు. ప్రధానంగా గ్రామాల్లో నీటి ట్యాంకులు, నల్లాల వద్ద మురుగును తొలగించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల, ఈగల బెడదకు నివారణ చర్యలు తీసుకుంటున్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి, పంచాయతీ చెత్త సేకరణ ట్రాక్టర్లో వేయాలని సూచిస్తున్నారు.

వ్యర్థాలు తొలగిస్తున్నాం



స్పెషల్ డ్రైవ్‌తో గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం. పారిశుద్ధ్య పనులు చేపట్టి స్వచ్ఛ గ్రామాలుగా మారుస్తున్నాం. కాలనీల్లో, ఖాళీ స్థలాల్లో చెత్త వ్యర్థాలు తొలగిస్తున్నాం. డ్రైనేజీలు పేరుకుపోయిన చెత్త వర్థాలు తొలగిస్తున్నాం. నల్లాలతో పాటు, గ్రామాల్లోని కాలనీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి వీధులను శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.

– గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, సర్పంచ్, కడ్తాల్

ముమ్మరంగా పనులు



స్పెషల్ డ్రైవ్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి వర్షాకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. దీంతో గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. చెత్త తొలగించడం, కాలనీలలోని రోడ్ల పైన ఎక్కడైనా గోతులు పడితే పూడ్చడం, డ్రైనేజీలు, మురుగు కాల్వలలో పేరుకున్న చెత్త, వ్యర్థాలు తీసేయడం, రానున్న వర్షాకాలంలో కాలనీల్లో నీరు నిల్వకుండా దారులను బాగు చేయడం తదితర పనులపై ప్రత్యేక దృష్టి సారించాం.

– మధుసుధనాచారి, ఎంపీఓ, కడ్తాల్

ఘనంగా ప్రతిష్ఠాపనోత్సవాలు



ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ కసిరెడ్డి

ఆమనగల్లు: మండల పరిధిలోని పోలెపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు రెండు రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం పోచమ్మ దేవతను వేద పండితుల మంత్రోచ్ఛరనల నడుమ ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రతిష్ఠాపనోత్సవాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ, పోలెపల్లి సర్పంచ్ బాలరాం, ఎంపీటీసీ సభ్యుడు దోనాదుల కుమార్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, ఉపసర్పంచ్ దారెడ్డి అంజన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుక్కమ్మ, స్థానిక నాయకులు లాలయ్య, వెంకటయ్య, జంతుక వెంకటయ్య, జంగయ్య, బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళలను, కళాకారులను కాపాడుకుంటాం



కళాకారులకు నగదు అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: అంతరించి పోతున్న కళలను, కళాకారులను కాపాడుకుంటామని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శ్రీలక్ష్మీచెన్నకేశవ కళాబృందం మహిళా సభ్యులచే త్వరలో నిర్వహించబోయే గ్రామీణ కళావేడుకలకు సంబంధించి ఆదివారం రూ.25వేల చేయూతనందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్‌అలీ, కళాబృందం సంభ్యులు పద్మ, జంగమ్మ, రాములమ్మ, ప్రేమలత, శ్రీలత, పల్లవి, పండు, రమ్య, స్వాతి, ప్రవళిక ఉన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీ రాములు, శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లు: బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం జీఎస్‌ఆర్ యువసేన ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. రాఘాయిపల్లిలో నిర్వహించిన వేడుకలలో నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి మందా జగన్నాథ్‌లతో కలిసి శ్రీనివాస్‌రెడ్డి 2,500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ సత్యం, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ అనురాధ, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, పోలెపల్లి ఎంపీటీసీ కుమార్ నాయకులు సయ్యద్ ఖలీల్, జహంగీర్, మాసూం, రూపం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపేట



ఆగ్రోమార్ట్‌ను ప్రారంభించిన ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే

శంకర్‌పల్లి: రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట చేస్తోందని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. ఆదివారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో రైతు ఆగ్రోమార్ట్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతి మండల కేంద్రాల్లో రైతు ఆగ్రోమార్ట్‌ల ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులను, విత్తనాలను అందించడం జరుగుతుందన్నారు. ఆగ్రో మార్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆగ్రో కేంద్రాల్లో ప్రభుత్వం తరపున వచ్చే సబ్సిడీలు వర్తిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాపారావు, మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు, పర్వేద ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, శ్రీనాథ్‌గౌడ్, ముకుందం, ఉపేందర్, సంజీవరెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి



కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

షాద్‌నగర్: గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండలం బూర్గులలో పార్టీ నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో పార్టీ బలోపేతానికి సైనికుల్లా పని చేయాలని సూచించారు. గ్రామకమిటీ అధ్యక్షుడిగా నర్సింలు, ఉపాధ్యక్షుడిగా కృష్ణయ్య, జంగయ్య, సంజయ్య, రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా అంజయ్య, సహాయ కార్యదర్శులుగా రంగయ్య, వెంకటయ్య, శ్రీను, కోశాధికారిగా మల్లేష్‌గౌడ్, రాములు, సభ్యులుగా సాధిక్, సహదేవ్, రాములు, భగవాన్, యాదయ్య, కృష్ణయ్యలను ఎన్నుకున్నారు. యూత్ కమిటీ అధ్యక్షుడిగా రాజేందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా శివకుమార్, శ్రీనివాస్ యాదవ్, శివ, రామ్ తదితరులను ఎన్నుకున్నారు.

మహాధర్నాను విజయవంతం చేద్దాం

కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి

కొందుర్గు: లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాని డిమాండ్ చేస్తూ సోమవారం షాద్‌నగర్‌లో చేపట్టనున్న అఖిలపక్ష మహాధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తే ఈ ప్రాంత ప్రజల నీటి కష్టాలు తీరుతాయన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సాగునీరు, తాగునీరు లభిస్తుందని, ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని తెలిపారు. ఈ ధర్నాకు అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదయ్య, మల్లయ్య, రవి, రామస్వామి, అజీమ్, యూసూఫ్ తదితరులు పాల్గొన్నారు.

దేశ సాంకేతిక విప్లవ వారధి.. రాజీవ్‌గాంధీ



కడ్తాల్: నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌గౌడ్ తదితరులు



ఆమనగల్లు: రాజీవ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పీసీసీ సభ్యుడు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: భారత దేశానికి సాంకేతిక విప్లవానికి పునాది వేసిన గొప్ప మహానుభావుడు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అని పీసీసీ సభ్యుడు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళి అర్పించారు. దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను కొనియడారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, కో ఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, టౌన్ ప్రెసిడెంట్ రాంచందర్‌నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హీరాసింగ్, నాయకులు భానుకిరణ్, షాబుద్దీన్, లక్ష్మయ్య, సత్యంయాదవ్, శేఖర్, ఇమ్రాన్, భరత్, రాజేశ్ తదితరులు ఉన్నారు.

ఆమనగల్లు పట్టణంలో..

ఆమనగల్లు: పట్టణంలో ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, నాయకులు కృష్ణనాయక్, వస్పుల శ్రీశైలం, అలీం, రాఘవేందర్, సురేశ్‌నాయక్ రాజశేఖర్, మహేశ్, సురేశ్, కాంగ్రెస్ సేవాదల్ తలకొండపల్లి మండల అధ్యక్షుడు కానుగుల దశరథం తదితరులు పాల్గొన్నారు.

ఆయన ఆశయాలను సాధించాలి

తలకొండపల్లి: మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక బస్టాండ్‌లో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆయన ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రాములు, మాజీ ఉప సర్పంచ్ చెన్నకేశవులు, అసెంబ్లీ కార్యదర్శి రవీందర్ యాదవ్, మైనార్టీ నాయకులు ఎండీ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

ఆయన సేవలు చిరస్మరణీయం: మంగమ్మ

తుర్కయంజాల్: దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ అన్నారు. ఆదివారం రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని తుర్కయంజాల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీల్, రవీందర్‌రెడ్డి, నాయకులు కొత్తకుర్మ శివకుమార్, బొక్క గౌతమ్‌రెడ్డి, మురళీధర్ రెడ్డి, గుడ్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



తలకొండపల్లి: రాజీవ్‌గాంధీ వర్ధంతిలో కాంగ్రెస్ నాయకులు



తుర్కయంజాల్: నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



షాద్‌నగర్: సమస్యలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని 20, 21 వార్డుల్లో ఎమ్మెల్యే బస్తీబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డు పరిధిలోని కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. షాద్‌నగర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు బస్తీబాట కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు కావాల్సిన కనీస సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తద్వారా పట్టణం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, మాజీ చైర్మన్ విశ్వం, సరిత, యాదగిరి, జీటీ శ్రీనివాస్, రవియాదవ్, రఘునాథ్ యాదవ్, శంకర్, భిక్షపతి, నరేష్, నర్సింలు యాదవ్, జంగరాజ్, సంతోష్, అశోక్ యాదవ్, ఖాజా, వెంకటేష్ యాదవ్, మహేష్ యాదవ్, మహేందర్ పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

కొందుర్గు: రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పేర్కొన్నారు. జిల్లా కోఆపరేటీవ్ మార్కెటింగ్ సొసైటీ ద్వారా కొందుర్గు మండల కేంద్రంలో మంజూరైన ఎరువులు, విత్తనాల దుకాణాన్ని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలకు విధిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం అందించే రాయితీలు రైతులకు అందేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

కొందుర్గు: సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు విజేతలుగా నిలవాలన్నారు. మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. క్రీడాకారులను నాయకులు దామోదర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రామకృష్ణా అభినందించారు. జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో సోమవారం హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న క్రీడాపోటీల్లో పాల్గొనే క్రీడాకారులను టీఆర్‌ఎస్ నాయకులు కృష్ణ అభినందించారు.

నిరుపేద కుటుంబానికి అండగా కండెపల్లి

షాద్‌నగర్‌రూరల్: అభివృద్ధి , సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని టీపీసీసీ సభ్యుడు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్టకు చెందిన సీమ ప్రేమిల దీనపరిస్థితిని చూసిన శ్రీనివాస్‌గౌడ్ వారికి కుటుంబానికి అండగా నిలిచారు. ఆదివారం ఆయన సొంత ఖర్చులతో ప్రేమిల ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కడెంపల్లి మాట్లాడుతూ.. పేదోడికి కూడు, గూడు, గుడ్డ నినాదంతో దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. అదే స్ఫూర్తితోనే ముందుకు సాగుతున్నామని చెప్పారు. హాత్‌సే హాత్ జోడో కార్యక్రమం చేపట్టిన సమయంలో ప్రేమిల కుటుంబ పరిస్థితి చూసి ఇంటి నిర్మాణానికి హామీ ఇచ్చామన్నారు. తనవంతు సాయంగా ఇంటి నిర్మాణానికి కృషి చేస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెంటారెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు విజయలక్ష్మి, శ్రీపాదరెడ్డి, నాయకులు భాస్కర్‌గౌడ్, శ్రీశైలంయాదవ్ పాల్గొన్నారు.